# హుస్నాబాద్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు: తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ లను కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్.
హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం మీడియా సమావేశంలో
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.
హుస్నాబాద్ ప్రజలు అభివృద్ధి కాంక్షించి నాపై విశ్వాసం ఉంచి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను మున్సిపల్ పాలక వర్గంగా గెలిపించారు.
హుస్నాబాద్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు అభినందనలు
హుస్నాబాద్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా హుస్నాబాద్ చుట్టు ఉన్న నాలుగు జిల్లా కేంద్రాల మాదిరి మరింత అభివృద్ధి చేస్తాం.
ఎన్నికల ముందే రాజకీయాలు..ఎన్నికల తరువాత రాజకీయాలకు అతీతంగా హుస్నాబాద్ అభివృద్ధి చేస్తాం అన్ని పార్టీలు సహకరించాలి.
పాలకవర్గం మొత్తం కలుపుకుంటూ అభివృద్ధి చేస్తాం
రాజకీయం చేయాలనుకుంటే కాంగ్రెస్ పార్టీ చరిత్ర గల పార్టీ రాజకీయాలు వేరు అభివృద్ధి వేరు.
అందరం కలిసి హుస్నాబాద్ లో మౌలిక సదుపాయాలు,వారి జీవన స్థితి గతులు మెరుగుపరిచి ఊరు పెరిగితే ఉపాధి పెరుగుతుంది విద్య, వైద్యం,ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ , స్ట్రీట్ లైట్స్ మున్సిపల్ యొక్క బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తాం.
కొత్త పాలకవర్గం చైర్ పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారీ పద్మ లు ఎన్నికయ్యారు వారికి శుభాకాంక్షలు.
ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించిన మాదిరి అందరినీ కలుపుకొని హుస్నాబాద్ అభివృద్ధి చేస్తాం
హుస్నాబాద్ అభివృద్ధి లో ఒక మోడల్ రూపొందిస్తాం శాసన సభ్యుడిగా పాలక వర్గానికి అండగా ఉంటా.
మౌలిక సదుపాయాల కల్పన లో ముందుంటాం అన్నిటికన్నా ముందు ప్రతి అంశంలో మా కొత్త టీం ముందుంటుంది.
చైర్ పర్సన్ దండి లక్ష్మీ మాట్లాడుతూ.
హుస్నాబాద్ లో ఉన్న 20 వార్డుల్లో అభివృద్ధి చేస్తాం ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం.
ప్రజా సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తాం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా
అందరితో కలిసి పట్టణ అభివృద్ధి చేస్తాం.
వైస్ చైర్మన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ
నాకు ఇచ్చిన బాధ్యత నిజాయితీగా నెరవేరుస్తా
అందరితో కలిసి పని చేస్తా నాకు బాధ్యత అప్పగించిన మంత్రి కృతజ్ఞతలు.
హుస్నాబాద్ తలెత్తుకునే విధంగా మంత్రి అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లారు దానికి సహకారంగా మేము ముందుకు పోతాం.

# ఉద్యోగం ఉంది జీతం చాలట్లే?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ ఐటీ రంగంలో ఫ్రెషర్ల పరిస్థితి
వచ్చే శాలరీ కనీస అవసరాలకే ఖర్చవుతోందని ఆందోళన..
దశాబ్ద కాలంగా పెరుగుదల లేని వేతనాలు
నగరాల్లో ఐటీ ఉద్యోగుల దయనీయ బతుకులు.
న్యూఢిల్లీ: దేశంలోని యువతకు ఐటీ జాబ్ అంటే ఒక క్రేజ్. అది కొందరికి డ్రీమ్ జాబ్. లక్షల రూపాయల్లో వేతనాలు, విలాసవంతమైన జీవితం, వారాంతపు సెలవులు, టీం డిన్నర్‌లు, తోటి ఉద్యోగులతో సరదా టూర్‌లు, ఎంజాయ్ మెంట్ అని అంతా చెప్తుంటారు. అయితే ఎంట్రీ లెవల్ ఉద్యోగుల విషయంలో మాత్రం ఇవేమీ నిజం కావనే చెప్పాలి. డిగ్రీలు పూర్తి చేసుకొని, ఎన్నో ఆశలతో కొత్తగా ఐటీ రంగంలో ఉద్యోగంతో అడుగు పెడుతున్న వారికి చేదు పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఆ డ్రీమ్ జాబ్ వారి కనీస అవసరాలను కూడా పూర్తిగా తీర్చలేకపోతున్నది. వచ్చిన జీతం మొత్తం కనీస అవసరాలకే ఖర్చవుతున్నది. ఎంట్రీ లెవల్ వేతనాలు తక్కువగా ఉండటం, దశాబ్ద కాలంగా వాటిలో ఎలాంటి పెరుగుదల లేకపోవడంతో నగరాల్లో జీవన వ్యయం పెరిగి చాలా ఇబ్బందులు పడుతున్నారు. భారత్‌లో ఐటీ ఉద్యోగం ఒకప్పుడు ఆర్థిక భద్రతకు ప్రతీక. అది మధ్యతరగతి కుటుంబాల కల. పదేండ్ల క్రితం ఐటీ జాబ్‌లో ప్రవేశిస్తే చాలు..వచ్చే జీతంతో హాయిగా జీవించొచ్చు. అప్పటితో ఉన్న ద్రవ్యోల్బణంతో ఖర్చులు కూడా తక్కువగా ఉండేవి. దీంతో ఐటీ రంగంలో ఎంట్రీ లెవల్ ఉద్యోగులు ఖర్చులో పోనూ పొదుపు కూడా చేసేవారు. కానీ పదేండ్ల తర్వాత పరిస్థితులు చాలా మారాయి. కానీ ఇప్పుడు అదే జీతంతో నగరాల్లో జీవించడం కష్టమైపోతోంది.
ప్యాకేజీ పెరగలే, ఖర్చులు పెరిగాయి..
ఐటీ రంగంలో పెద్ద కంపెనీలుగా చెప్పుకునే సంస్థల్లోనూ కొత్తగా చేరే ఫ్రెషర్లకు ఇస్తున్న జీతాలు పదేండ్ల నుంచి పెద్దగా పెరిగిందేం లేదు. కానీ జీవన వ్యయం మాత్రం గణనీయంగా పెరిగింది. ఒక ఫ్రెషర్ వార్షిక వేతనం రూ.3.8 లక్షలుగా అనుకుందాం. అంటే నెలకు వచ్చే మొత్తం వేతనం రూ.31 వేలు. ఇందులో ఇతర కటింగ్‌లు తీసివేస్తే సదరు ఫ్రెషర్ ఉద్యోగికి దక్కేది రూ. 27 వేల నుంచి రూ. 29 వేలు మాత్రమే. అయితే బెంగళూరు, హైదరాబాద్, ముంబయి, పూణే, ఢిల్లీ, నోయిడా, చెన్నై వంటి నగరాల్లో ఐటీ రంగంలో ఉద్యోగాలు చేస్తున్న ఫ్రెషర్లు.. తమకు వచ్చే ఈ వేతనంతో ఆర్థికంగా సతమతమవుతున్నారు.
ఎందుకంటే,నగరంలో పెరుగుతోన్న జీవన వ్యయం. ఇలాంటి నగరాల్లో ఇంటి అద్దె సగటును రూ. 8వేల నుంచి 12 వేలుగా ఉంటోంది. ఇక భోజనం, కిరాణా ఖర్చులు రూ.5 వేల నుంచి రూ.7 వేలుగా, ప్రయాణ ఖర్చులు రూ.2వేల నుంచి రూ.4వేలుగా ఉండొచ్చు. ఇక ఎలక్ట్రిసిటీ బిల్లు, వైఫై బిల్లు కలుపుకొని రూ.2 వేలుగా ఉంటుంది. దీంతో ఎంట్రీ లెవల్ ఉద్యోగులకు తమకు వచ్చే వేతనం కంటే ఖర్చుల మొత్తమే ఎక్కువగా ఉంటోంది. ఈ పరిస్థితుల్లో వారికి సేవింగ్స్ కూడా ఉండటం లేవు. కేవలం ఉద్యోగం చేస్తున్నామా, ఉంటున్నామా అన్న విధంగా వారి జీవితం సాగిపోతోంది. అయితే ఫ్రెషర్లకు ఇలాంటి పరిస్థితి రావడానికి అనేక కారణాలు ఉన్నాయంటూ పలువురు ఐటీ, ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.
పదేండ్లుగా స్థిరమైన వేతనాలు
2013లో ఫ్రెషర్లకు ఇచ్చిన ప్యాకేజీలు రూ.3-3.5 లక్షలు. 2026లో కూడా వారి వార్షిక వేతనంలో పెద్దగా మార్పు లేదు. దాదాపు 2013నాటి స్థాయిలోనే ప్యాకేజీలు అందుతున్నాయి. కానీ దశాబ్ద కాలానికి పైగా దేశంలో ఎన్నో మార్పులు వచ్చాయి. ముఖ్యంగా అద్దె, ఆహారం, ప్రయాణ ఖర్చులు మూడు రెట్లు పెరిగాయి. నగరాల్లో జీవన వ్యయం తీవ్రమైంది. ఇక ఐటీ రంగంలో బహుళజాతి కంపెనీలుగా చెప్పుకునే సంస్థలు సైతం ఫ్రెషర్లపై కనికరం చూపెట్టటం లేవు. ఈ సంస్థలు కూడా తక్కువ మొత్తంలోనే ఫ్రెషర్లకు ప్యాకేజీలు ఆఫర్ చేస్తుండటం గమనార్హం..
పెరిగిన కంపెనీల లాభాలు
ఉద్యోగుల జీతాల్లో పెద్దగా మార్పులేవీ కనిపించనప్పటికీ,ఐటీ కంపెనీల ఆదాయాలు మాత్రం విపరీతంగా పెరిగాయి. ఎగ్జిక్యూటివ్ జీతాలు కూడా ఎగబాకాయి. ఇలాంటి పరిస్థితులు యువ ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తిని పెంచుతోందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.
బ్రాండ్ విలువ కోసం రాజీ
దేశంలోని యువతలో చాలా మంది పెద్ద కంపెనీలో పని చేయడాన్ని గర్వంగా భావిస్తున్నారు. ఇందుకు తక్కువ ప్యాకేజీని సైతం వారు అంగీకరిస్తున్నారు. భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నారు. దీంతో ఎంత కష్టమైనా,ఐటీ రంగంలో తక్కువ వేతనంతో సైతం నగరాల్లో యువత తమ జీవనాన్ని సాగిస్తున్నారు.
భవిష్యత్తుకు హామీనివ్వని ఉద్యోగం
చాలా మంది యువత ఈ పరిస్థితిని నిరుద్యోగం కంటే కాస్త బెటర్ అని భావిస్తున్నారు. అలా అని ఇది సౌకర్యవంతమైన జీవితం కూడా కాదని చెప్తున్నారు. ఒకవైపు స్థిరమైన జీతం ఉన్న ఉద్యోగం ఉందనే నమ్మకం, మరోవైపు ఆ జీతంతో భవిష్యత్తు నిర్మించలేని అసహాయం వారిలో కనిపిస్తున్నది.
కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వాలు ఆలోచించి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. దశాబ్ద కాలంలో వేతనాల్లో ఆశించినంతస్థాయిలో మార్పు రాకపోవడాన్ని మేధావులు తప్పుబడుతున్నారు.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

## బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు

**శివుని దర్శించుకున్న నాయకులు అధికారులు**
**శివాలయాలకు పోటెత్తిన వేలాది మంది భక్తులు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఆదివారం మహా శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి శివాలయాలకు తెల్లవారుజాము నుంచే వేలాదిమంది భక్తులు వచ్చారు ఎంతో పవిత్రంగా పూజలు చేసి శివునికి కాయ కర్పూరం సమర్పించారు శివాలయాలు చుట్టూ ఎంతో భక్తి శ్రద్ధలతో తిరిగారు లంక మల్లబైరవకోన బ్రహ్మంగారిమఠం మల్లెంకొండేశ్వర స్వామి రూపారం పేట శివాలయాలు భక్తులతో నిండిపోయాయి పతి శివాలయం వద్ద భక్తులకు అన్న ప్రసాదం చేశారు పోరుమామిళ్ల మండలం సిద్దవరం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సిద్దేశ్వర స్వామి సిద్ధులు క్షేత్రాన్ని మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి సతీమణి తులసమ్మతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, ఎమ్మెల్సీ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని నియోజకవర్గం ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాలు, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమం అనంతరం వేద పండితులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పుణ్యఫలాలు పొందారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ జనరల్ సెక్రటరీ సిద్ధమూర్తి రాజారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, ఉప సర్పంచ్ రమణారెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం నుండి తిరిగి వస్తున్న భక్తుల కొరకు శభాష్ పురం గ్రామంలో అన్నదాన కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మహాశివరాత్రి జాగరణ అనంతరం శ్రీశైలం నుండి తిరిగి వస్తున్న భక్తుల కొరకు తుగ్గలి మండల పరిధిలోని గల శభాష్ పురం గ్రామం పంచాయతీ పరిధిలోని దిగువ చింతల కొండ గ్రామ శివారులలో వెలసిన శివాలయం వద్ద శభాష్ పురం గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.మొదటగా సోమవారం రోజున శివపార్వతులకు ప్రత్యేక అభిషేకాలను పూజలను నిర్వహించి,స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించి శ్రీశైలం నుండి తిరిగివస్తున్న భక్తుల కొరకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శభాష్ పురం గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లంక మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం బద్వేల్ మండలం లంక మల్లేశ్వర స్వామిని కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ దర్శించుకున్నారు శివునికి ప్రత్యేక పూజలు చేశారు భక్తులకు అధికారులు కల్పించిన సౌకర్యాల గురించి అ డిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్ వెంట బద్వేలు ఆర్డిఓ చంద్రమోహన్ మైదుకూరు డిఎస్పి బద్వేలు తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా ఆంధ్రభోజుడు శ్రీ కృష్ణదేవరాయ జయంతి వేడుకలు

**ఉప్పర్లపల్లి గ్రామంలో ఘనంగా దేవరాయల జయంతి వేడుకలు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లి గ్రామం నందు విజయనగర సామ్రాజ్య చక్రవర్తి ఆంధ్రభోజుడు శ్రీ కృష్ణ దేవరాయల జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్ రాయల్,అప్పా చంద్రశేఖర్,నీలా మనోహర్,పోస్ట్ వెంకటేష్,రాయల టైమ్స్ ఎడిటర్ శేఖర్ బాబు
లు శ్రీకృష్ణదేవరాయలు,చత్రపతి శివాజీ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల చాకచక్యతను పరిపాలన గురించి వారు ప్రజలకు తెలియజేశారు.శ్రీకృష్ణదేవరాయల పాలనలో మన దేశం సిరిసంపదలతో సుభిక్షంగా ఉందని వారు తెలియజేశారు.మన దేశానికి వన్నెతెచ్చిన పోరాట యోధులను ఎప్పటికీ మరవకూడదని వారు ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్,నాగార్జున,కంబగిరి రాయల సంఘీయులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పార్టీ సమన్వయకర్త ముఖ్యమంత్రి వద్ద నో ఎంట్రీ

**ముఖ్యమంత్రితో బేటికి రాని పిలుపు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డిలకు పెద్ద షాక్ తగిలింది శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్ద కడప జిల్లా ఎమ్మెల్యేలు పార్టీ ఇన్చార్జిలు హాజరయ్యారు కడప పొద్దుటూరు మైదుకూరు జమ్మలమడుగు కమలాపురం ఎమ్మెల్యేలు రాజంపేట పులివెందుల పార్టీ ఇన్చార్జిలు బీటెక్ రవి హాజరయ్యారు ముఖ్యమంత్రి పిలుపుమేరకు వీరంతా ఆయన వద్దకు వచ్చారు కానీ బద్వేలు టిడిపి ఇంచార్జ సమన్వయకర్తలకు ఏమాత్రం పిలుపు రాలేదు ఇది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది బద్వేల్ నియోజకవర్గం లో గత ఆ రూసంలో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించలేదు అంతేకాక డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి విజయమ్మ రి తీష్ రెడ్డిల మధ్య విభేదాలు తారాస్థాయిలో ఉన్నాయి గత ఏడు మాసాలుగా విభేదాలు మరింత పెరిగిపోయాయి పార్టీ కార్యక్రమాలు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జయంతి వేడుకలు రెండు వర్గాలు వేరువేరుగా చేశారు విజయమ్మ రితీష్ రెడ్డిలను వ్యతిరేకించే పార్టీ నాయకులు కార్యకర్తలు ఇప్పుడు సూర్యనారాయణ రెడ్డి పంచన చేరారు క్రమేపి సూర్యనారాయణ రెడ్డి బలం పెరిగిందని చెప్పాలి ఇటీవల బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ విషయంపై పార్టీ అధిష్టానం సూర్యనారాయణ రెడ్డి రితీష్ రెడ్డి ల మధ్య నిర్వహించిన సర్వేలో సూర్యనారాయణ రెడ్డికి నాయకులు కార్యకర్తలు భారీ మెజార్టీ ఇచ్చారు అప్పటినుండి సూర్యనారాయణ రెడ్డి రితీష్ రెడ్డి
విజయమ్మల మధ్య విభేదాలు మరింతగా పెరిగాయి ఆ విభేదాలు ఇప్పటికీ అలాగే ఉన్నాయి ఈ విషయం పార్టీ అధిష్టానానికి కూడా బాగా తెలుసు అందుకే ముఖ్యమంత్రి భేటీ కి విజయమ్మ రితీష్ రెడ్డి లను పిలవలేదని సమాచారం ఈ విషయం ఇప్పుడు చర్చ నయాంశంగా మారింది ఎందుకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి విజయమ్మకు రితీష్ రెడ్డికి
పిలుపు రాలేదు నాయకుల్లోనూ కార్యకర్తల్లోనూ ఇదే విషయం చర్చకు దారి తీస్తుంది శనివారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ విజయవాడలో ఉన్నారు తన అనుచరులతో కలిసి కనకదుర్గమ్మ దర్శనం కూడా చేసుకున్నారు పిలుపు లేకపోవడంతో ఆమె ముఖ్యమంత్రిని కలవలేకపోయారు బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ వరుస ఓటములు చవిచూడడంతో పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రికి మంత్రి నారా లోకేష్ కు ఈ నియోజకవర్గం పై సదాభిప్రాయం లేకుండా పోయింది.

## ఆహ్లాద వాతావరణంలో నేత్రపర్వంగా రథోత్సవ వేడుకలు



పెద్దఎత్తున హాజరై మొక్కులను తీర్చుకున్న భక్తులు. భక్తులకొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లె గ్రామ సమీపంలోని గల బోడబండ పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ పకీరప్ప గురు స్వాములు,శ్రీ యల్లప్ప గురుస్వాములు మరియు శ్రీ ఆంజనేయులు తాత వారి రథోత్సవ వేడుకలు అశేష జనవాహిని మధ్య ఆహ్లాద వాతావరణంలో నేత్రపర్వంగా సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉదయం శ్రీ పక్కీరప్ప స్వామి,శ్రీ యల్లప్ప స్వామి,శ్రీ ఆంజనేయులు తాత ఉత్సవమూర్తులు అప్పా నారాయణ స్వామి ఆధ్వర్యమున గంగాస్నానం నిర్వహించారు. అనంతరం పెరవలి గ్రామము గవ్వల గురునాథం,మొలగవెల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ రంగన్న తాత,శ్రీ పక్కీరప్ప తాత భక్తాదులు మరియు హైదరాబాద్ శ్రీరాములు చేత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంధ్యావేళలో నిర్వహించిన శ్రీ పకీరప్ప గురు స్వాములు,శ్రీ యల్లప్ప గురుస్వాములు,శ్రీ ఆంజనేయులు తాత వారి రథోత్సవ వేడుకలకు భక్తులు,ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మొక్కులను తీర్చుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ధర్మకర్త అప్పా వేణు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ గౌడ్, జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి భీమన్న, అప్పా చంద్రశేఖర్,అప్పా నారాయణ స్వామి, నీలా ప్రసాద్,నీలా మనోహర్,సుంకప్ప, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

